# దేవుని వాక్యాన్ని వివరిస్తూ యేసు ప్రజల హృదయాలను కదిలించాడు

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా, ప్రాచీన ప్రవక్తలు, యేసును గూర్చి చెప్పిన ప్రవచనాలు నేర్చుకునేట్టుగా ఎమ్మాయి మార్గంలో శిష్యులకు జరిగినట్టుగా పిల్లల హృదయాలు కదిలించబడడానికి సహాయం చేయండి."

పిల్లల వయస్సులు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయి లేదా టీచర్ లూకా 24:13-35 నుండి మండే హృదయాల కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

దేవుని వాక్యం తన్ను గూర్చి ఏమని ముందుగా ప్రవచించిందో యేసు ఇద్దరు యౌవనులకు వివరించాడు. వారికి ఎంత సంతోషమయ్యిందంటే అది వారి హృదయాలను మండించింది. దేవుడు తన ప్రజలకు ఏం జరిగించబోతున్నాడో తన ప్రవక్తలకు తెలియజేసాడు.



ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది)*

- ఆ ఇద్దరు మనుష్యులు యేసును మొదటిసారి చూచినప్పుడు గుర్తించారా? *(16వ వచనం)*
- ఆ ఇద్దరు మనుష్యులు ఎందుకు విచారంగా కనిపించారు? *(20వ వచనం యేసు చనిపోయినందుకు)*
- యేసును గూర్చి వారేమని చెప్పారు? *(19-23 వచనాలు)*
- వారి విచారం గూర్చి యేసు ఏమన్నాడు? *(26వ వచనం)*
- ఆ ఇద్దరికి యేసు ఏం వివరించాడు? *(27వ వచనం)*
- చివరికి ఆ మనుష్యులు ఎప్పుడు యేసును గుర్తించారు? *(30, 31 వచనాలు)*

ఎమ్మాయి మార్గమున శిష్యులు నడచిన సంఘటనను లూకా 24:13-35 నుండి నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన యొక్క నాయకునితో సంప్రదించి ఈ నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలి.
- మీ బోధన సమయంలో పిల్లలను ప్రదర్శనకు సిద్ధపర్చాలి.
- చిన్న పిల్లలు సిద్ధపడడానికి పెద్ద పిల్లలు సహాయంచేయాలి.

- పెద్ద పిల్లలు లేక పెద్దవారు యేసు, కీర్తనకారులు (6 గురు) మరియు కథకుని పాత్రలు ధరించాలి. కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో లేదా ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.

  కీర్తనకారుడు కీర్తనలు 22వ అధ్యాయం చదవడం లేక కంఠస్థంగా చెప్పడం చేయాలి.
- చిన్న పిల్లలు క్లియోపా సహచరుడు మరియు శిష్యుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** లూకా 24:13–27 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత క్లియోపా ఏం చెపుతున్నాడో వినండి అనాలి.

**క్లియోపా :** (సహచరునితో నడుస్తూ మాట్లాడాలి) యేసు చనిపోయినందుకు నాకు దుఃఖంగా వుంది. దేవుడు ఎందుకలా జరుగనిచ్చాడు?

**యేసు :** "నా స్నేహితులారా, మీరు నడుస్తూ ఏం మాట్లాడుకొంటున్నారు?"

**సహచరుడు :** "యేసు చనిపోయాడు ఆయన శక్తిమంతుడైన ప్రవక్త. ఆయన ఇశ్రాయేలీయుల రాజవుతాడని అనుకున్నాం. కాని మాపాలకులు ఆయనను చంపేశారు. ఈరోజు కొందరు స్త్రీలు ఆయన తిరిగి బ్రతికాడని అంటున్నారు"

**యేసు :** "మీకు అర్థంకాలేదా? అతడు హింసనొంది చనిపోవాలి. అతన్ని గూర్చి లేఖనాలు ఏం చెపుతున్నాయో వినండి"

**కథకుడు :** యేసు గూర్చి ముందుగానే తెలుపబడిన లేఖనాలను ఉదహరించాడు. అప్పుడు వారి హృదయాలు వారిలో మండసాగాయి. కీర్తనలు 22వ అధ్యాయంలో దావీదు క్రీస్తు యొక్క సిలువ మరణం గూర్చి ముందుగానే తెలిపాడు.

**కీర్తనకారుడు :**

"నా దేవా నా దేవా నా చేయి ఎందుకు విడిచితివి,

నన్ను చూచు వారందరు పెదవులు విరిచి
    తల ఆడించుచు నన్ను అపహసించుచున్నారు.

యెహోవా మీద నీ భారము మోపుము ఆయన వానిని విడిపించునేమో
    వాడు ఆయనకు ఇష్టుడు గదా ఆయన వానిని తప్పించునేమో అందురు.

దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారు
వారు నా చేతులను నా పాదములను పొడిచి యున్నారు.
    నా యెముకలన్నియు నేను లెక్కింపగలను, వారు నిదానించుచు నన్ను తేరి చూచుచున్నారు.
నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు
    నా అంగీ కొరకు చీట్లు వేయుచున్నారు.

**కథకుడు :** కథలోని రెండవ భాగం లూకా 24:28–35 నుండి చెప్పాలి. తర్వాత క్లియోపా ఏమంటున్నాడో వినండి అనాలి.

**క్లియోపా :** (యేసుతో మాట్లాడుతూ) స్నేహితుడా, సమయం మించిపోయి రాత్రి అయ్యింది. ఇక ముందుకుపోవడం వద్దు ఈ రాత్రికి మాతో నిలిచిపో".

**యేసు :** "నేనే రొట్టెవిరుస్తాను, దేవా! ఈ ఆహారానికై నీకు వందనాలు" (రొట్టెవిరిచినట్లు నటించి ముక్కలు వారికి అందించాలి)

**క్లియోపా మరియు సహచరుడు :** శిష్యుల యొద్దకు పరుగెత్తి "అతడు ఆయనే! అతనే యేసు! ఆయన శిష్యులకు చెప్పండి" అని ఉద్వేగంగా అంటారు.

**శిష్యులు :** అవును ఇది నిజమే ఆయనను మేము కూడా చూసాం. ఆయన తిరిగి బ్రతికాడు.

**కథకుడు :** ప్రదర్శనకు సహకరించిన అందిరికి వందనాలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఈ ప్రదర్శన పిల్లలు పెద్దల కొరకుచేసినట్టయితే పైన ఉన్న ప్రశ్నలను కూడ వారు పెద్దలను అడగవచ్చు.

**అడగండి :** యేసును గూర్చి మరియు ఆయన పునరుత్థానమును గూర్చి విన్నప్పుడు హృదయంలో ఆనందం కలిగే సమయాలను ఉదహరించ మనండి.

**గీయండి :** హృదయంలో అగ్నిమండుతున్నట్టుగా పటం గీయండి. పిల్లలు గీసిన చిత్రాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపిస్తూ యేసు చనిపోలేదు గనుక మనహృదయాలను సంతోషంతో నింపుతాడు. ఆయన పరిశుద్ధాత్మ మనలో సదాకాలం నివసిస్తూ ఉంటుందని వివరించండి.



**కంఠస్థం చేయండి :** యెహెజ్కేలు 36:25–26 (చిన్నపిల్లలు 26వ వచనం నేర్చుకోవాలి)

మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీమీద పరిశుద్ధ జలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను.

నూతన హృదయము మీకిచ్చెదను. నూతన స్వభావము మీకు కలుగజేసెదను. రాతి గుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను.

**ప్రార్థన :** ప్రియప్రభువా, మీ పునరుత్థానమును జ్ఞాపకం చేసుకొన్నప్పుడు మా హృదయంలో మండుతున్నట్లుగా సంతోషంకలుగుతున్నది. నీవు చనిపోయి తిరిగి లేచావు. నీవు మాలో ఉండి జీవాన్ని ఇచ్చావు. మా కన్నులతో నిన్ను చూసి నీతో సదా జీవించడానికి ఇష్టపడుతున్నాం యేసు ప్రభువా త్వరగా రా!

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net